నమస్తే తెలంగాణ

మంగళవారం 21 నవంబర్ 2023

# సంక్షేమం మెచ్చి బీఆర్ఎస్‌లో చేరికలు

**విప్ సమక్షంలో పార్టీలో చేరిన బీజేపీ నేతలు**



జంగయ్యకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న విప్ గాంధీ

మియాపూర్, నవంబర్ 20 : రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి జంగయ్య యాదవ్ ఆయన అనుచరులు పార్టీ నేతలు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్‌ల ఆధ్వర్యంలో విప్ గాంధీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు సోమవారం విప్ తన నివాసంలో వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం విప్ గాంధీ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు నచ్చి పెద్ద ఎత్తున ప్రతిపక్ష పార్టీ నేతలు గులాబీ కండువా కప్పుకుంటున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమం కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, ఆచరణ సాధ్యం కాని హామీలిస్తున్న ప్రతిపక్షాలపై ప్రజలకు ఏమాత్రం విశ్వాసం లేదన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో హ్యాట్రిక్ విజయం తమదేనని విప్ గాంధీ స్పష్టం చేశారు. రూ. 9 వేల కోట్లతో నియోకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని, రాబోయే రోజులలో మరింత అభివృద్ధికి ప్రణాళికలతో సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కావాలంటే గాంధీని గెలిపించాలి

**ఎమ్మెల్యే గాంధీకి మద్దతుగా విస్తృత ప్రచారం..**



వివేకానందనగర్ డివిజన్‌లో ప్రచారంలో కార్పొరేటర్ రోజాదేవి, విప్ గాంధీ కుటుంబ సభ్యులు

మియాపూర్, నవంబర్ 20 : శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీకి మద్దతుగా డివిజన్‌లలో కార్పొరేటర్లు ముమ్మర ప్రచారం చేస్తున్నారు. మియాపూర్ డివిజన్‌లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, వివేకానందనగర్ డివిజన్‌లో విప్ గాంధీ సతీమణి శ్యామల కుటుంబ సభ్యులతో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, ఆల్విన్ కాలనీ డివిజన్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్‌ల నేతృత్వంలో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ సక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. అభివృద్ధి సంక్షేమం కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, నియోజకవర్గ పురోగతి గాంధీతోనే సాధ్యమని ఓటర్లను చైతన్య పరుస్తున్నారు. గాంధీకి హ్యాట్రిక్ విజయం అందించి అసెంబ్లీకి పంపించాలని కార్పొరేటర్లు ఓటర్లను కోరారు.



బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలికి కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న కార్పొరేటర్ మంజులరెడ్డి



ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్





కొండాపూర్‌లో ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ హమీద్ పటేల్

**పేదల పక్షపాతి ..**

కొండాపూర్, నవంబర్ 20 : పేదల పక్షపాతిగా పని చేస్తున్న బీఆర్ఎస్ పాలననే ప్రజలు కోరుకుంటున్నారని చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీకి మద్దతుగా సోమవారం ఆమె బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పేదల పక్షపాతిగా పాలనను కొనసాగిస్తున్నారని, మరోమారు బీఆర్ఎస్ పాలనను ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారన్నారు.

**బీఆర్ఎస్‌లోకి**

**చందానగర్ మహిళా మోర్చ అధ్యక్షురాలు..**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అందుతున్న సంక్షేమాలు, సాధించిన అభివృద్ధిని మెచ్చి చందానగర్ డివిజన్ బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శోభా దూబే యువ నాయకులు శ్రీకాంత్, ప్రశాంత్‌రెడ్డి, దేవలతో కలిసి డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనను మెచ్చి పార్టీలోకి చేరుతున్నారన్నారు. వారంటీలు లేని గ్యారంటీలతో ఓట్ల కోసం వస్తున్న నాయకులను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. అభివృద్ధి, సంక్షేమాలకు జై కొడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎన్నికలేవైనా.. గెలుపు బీఆర్ఎస్‌దే**

ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, ప్రజలు సంతోషంగా ఉన్నారని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సోమవారం ఆయన నియోజకవర్గం అభ్యర్థి అరెకపూడి గాంధీకి మద్దతుగా డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

**డివిజన్‌లో ముమ్మర ప్రచారం..**

శేరిలింగంపల్లి: అభివృద్ధి కావాలంటే కారు గుర్తుకే ఓటేసి బీఆర్ఎస్ పార్టీ అరెకపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించాలని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. సోమవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని సోఫాకాలనీ, గోపన్‌పల్లి తండా గ్రామంలో ఆయన బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ తరుపున ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నీరుడి గణేశ్ ముదిరాజ్, చెన్నంరాజు, రాగం జంగయ్య యాదవ్, శంకరి రాజు ముదిరాజ్, అనిల్‌లతో పాటు మహిళ నాయకురాలు రాజేశ్వరమ్మ పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటి నుంచే ఓటింగ్..

- నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో 12 బృందాలు
- నేడు పోలింగ్‌కు ఆఖరు
- తనిఖీ చేసిన ఆర్‌వో

మియాపూర్, నవంబర్ 20: వృద్ధులు వికలాంగులకు ఎన్నికల సంఘం తొలి సారిగా ఇంటి నుంచే ఓటు వేసేందుకు కల్పించిన అవకాశానికి సంబంధించి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రక్రియ ప్రారంభమైంది. సంఘం ఆదేశాల మేరకు సోమ, మంగళవారాల్లో ఈ ప్రక్రియను చేపడుతున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఒక రోజు పోలింగ్ పూర్తయింది. శేరిలింగంపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటి నుంచే ఓటింగ్‌కు 80 ఏండ్లు పై బడిన వృద్ధులు, వికలాంగులు 371 మంది ఈ అవకాశానికి నిర్ధారిత గడువులో ఫాం 12డీ ని బీఎల్‌వోలకు సమర్పించారు. ఇందుకు సంబంధించి 20, 21న ఇంటి వద్ద ఓటింగ్‌ను అధికారులు చేపట్టారు. కాగా నియోజకవర్గ వ్యాప్తంగా 12 పోలింగ్ బృందాలు.. దరఖాస్తు చేసుకున్న ఓటర్ల నివాసానికి వెళ్లి తొలి రోజు పోలింగ్‌ను చేపట్టాయి. పోలింగ్ ఆసాంతాన్ని వీడియో రికార్డింగ్ చేసారు. కాగా తొలి రోజు ఇంటి నుంచే ఓటింగ్ పోలింగ్ ప్రక్రియను నియోజకవర్గ ఎన్నికల అధికారి (ఆర్‌వో) శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. అత్యంత పకడ్బందీగా ప్రక్రియను నిర్వహించినట్లు తెలిపారు. అయితే ఈ తరహా ఇంటి వద్ద పోలింగ్ మంగళవారం రెండో రోజు మాత్రమే కొనసాగనున్నది. ఫాం 12 డీ ఇచ్చి ఇంటి నుంచే ఓటు వేయని పక్షంలో వారు ఓటు వేసినట్లుగా అధికారులు పరిగణించనున్నారు. ఆర్‌వో వెంట ఏఆర్‌వో రజనీకాంత్‌రెడ్డి, ఇతర అధికారులున్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

మాదాపూర్, నవంబర్ 20: గంజాయి తరలిస్తున్న వ్యక్తిని శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్ శాఖ పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి 65 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధికారులు వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన సూరజ్ నవరత్ర (23) కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చి.. లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో దిగాయి. అతడి వద్ద పెద్ద పెద్ద బ్యాగులు ఉన్నాయి. అటుగా వెళ్తున్న ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్, పోలీస్ సిబ్బంది అనుమానంతో ఆ బ్యాగులను పరిశీలించారు. గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయి. ఆ వ్యక్తిని స్టేషన్‌కు తరలించిన పోలీసులు.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. సమావేశంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్, ఎస్సైలు వీరబాబు, శ్రీనివాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



కూకట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత న్యాయ సదస్సులో హెచ్ఎం.గురువాచారి, ఇన్‌చార్జి హెచ్ఎం.నరేందర్‌రెడ్డి, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ హారిక, న్యాయ కళాశాల విద్యార్థులు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 20 : బాలబాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ప్రధానోపాధ్యాయులు గురువాచారి అన్నారు. సోమవారం కూకట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆనంత న్యాయ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత న్యాయ సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురువాచారి, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డి, న్యాయ కళాశాల ప్రధానాచార్యులు ఎంవీ.హారిక, ఇన్‌చార్జి బి.లక్ష్మీ ప్రసన్నలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజంలో మహిళలు, బాలబాలికలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని.. అలాంటి సంఘటలు ఎదురైనప్పుడు ధైర్యంగా పోరాడాలని కోరారు. యువత చెడు ఆలవాట్లకు బానీసలు కాకుండా క్రమశిక్షణతో చదువుకుని ఉన్నతంగా జీవించాలన్నారు. బాలాబాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలు, మత్తు పదార్థాల ప్రభావంపై న్యామ కళాశాల విద్యార్థులు నాటిక రూపంలో సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో అంజుం బేగం, సరిత, స్వాగత నాయక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మియాపూర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



గచ్చిబౌలి డివిజన్‌లో ప్రచారంలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా



చందానగర్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ మంజులరెడ్డి